మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం | 11 | అక్టోబర్ | 2023 | పేజీలు : 4

## ముఖ్యమంత్రి అల్పాహార పథకమును పరిశీలన చేసిన డిఈఒ



**చండూర్ – అక్టోబర్ 10( మనం న్యూస్ ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంగారుగడ్డ లో నిర్వహించబడుతున్న ముఖ్యమంత్రి అల్పాహార పథకమును జిల్లా విద్యాశాధికారి బొల్లారం బిక్షపతి సందర్శించి ఈరోజు వండబడిన టమాటా బాత్ మరియు సాంబారును స్వయంగా వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం నిర్ణయించిన ఈ కార్యక్రమాన్ని విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారము అందించి విజయవంతం చేయాలని కోరినారు. ఈరోజు తయారు చేయబడిన అల్పాహారము టమాటా బాత్ మరియు సాంబారు రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రామలింగయ్య, అంగన్వాడి సిడిపిఓ ఇతర పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## తెలంగాణలో బీఆర్ఎస్ విజయాన్ని ఎవరు ఆపలేరు : మంత్రి కేటీఆర్

### – బీఆర్ఎస్‌లో చేరిన వైఎస్‌టీపీ రాష్ట్ర నాయకులు జేవీఆర్



**హుజూర్‌నగర్,అక్టోబర్10,మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర నాయకులు జిల్లా అధ్యక్షులు, నియోజవర్గ ఇంఛార్జ్ మాజీ డీసీఎంఎస్ చైర్మన్ జల్లేపల్లి వెంకటేశ్వర్లు(జేవీఆర్) మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రి కేటీఆర్, జగదీష్‌రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జేవీఆర్‌కు పార్టీ కండువ కప్పిన అనంతరం మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డిలు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులను ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, కార్యకర్తలు బీఆర్ ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, నల్గొండ ఎమ్మెల్యే కంచెర్ల భూపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా నిర్వహించాలి

### –డిసెంబర్ 5 వరకు ఎన్నికల ప్రవర్తన నియమాలు, జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి అర్.వి.కర్ణన్



**నల్గొండ, అక్టోబర్ 10 (మనం న్యూస్ ) :** నల్గొండ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ననుసరించి తెలంగాణ రాష్ట్ర శాసన సభ సాధారణ ఎన్నికలు స్వేచ్ఛగా,శాంతి యుతంగా, నిష్పక్షపాతంగా,పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి అర్.వి.కర్ణన్ అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి సోమవారం నుండి అమలు లోకి వచ్చినందున పకడ్బందీ గా అమలు చేయాలని అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్లో ఆర్వోలు, ఏఆర్వోలు, ఎఫ్ ఎస్ టి, ఎమ్ సి సి, వి ఎస్ టి, ఎస్ ఎస్ టి,అకౌంటింగ్ ,ఎన్నికల వ్యయ పర్యవేక్షణ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలలో నైతిక విలువలు పాటిస్తూ రాజ్యాంగంలో అందరూ సమానులే అనే భావనతో అన్ని వర్గాలు,..

మిగతా 2లో...

## ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి

### – జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**భువనగిరి, అక్టోబర్ 10 (మనం న్యూస్):** ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నోడల్ టీమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు సంబంధించిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్, వీడియో సర్వెలెన్స్, వీడియో వ్యూయింగ్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్, అకౌంటింగ్ టీమ్, ఎంసిఎంసి, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ తదితర టీముల అధికారులకు ఎన్నికల విధుల పట్ల జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరికి ఎన్నికలలో పాల్గొనేందుకు సమాన అవకాశాలు కల్పించేందుకు భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రవేశపెట్టిందని, దీనిని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేసేందుకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ప్రతి సెక్టార్ అధికారికి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలకు వారికి కేటాయించిన విధులు, నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే సమయంలో ముందస్తుగా ఆధారాలు సేకరించాలని, రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ప్రజల నుంచి 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి- విజల్ యాప్ ద్వారా ఫిర్యాదులు వస్తాయని, వాటికి నిర్దేశిత సమయంలో వెంటనే స్పందించాలని అన్నారు. సి – విజల్ యాప్ లో వచ్చిన ఫిర్యాదులను 100 నిమిషాల గడువు లోపు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలపై అవకాశం అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, భువనగిరి ఆర్డీవో అమరేందర్, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, ఎన్నికల విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

### – హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని 6చెక్‌పోస్టులు ఏర్పాటు
### – ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి




**హుజూర్‌నగర్,అక్టోబర్10,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో భాగంగా హుజూర్‌నగర్ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల నిర్వహణకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారి ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ ప్రకాష్‌లతో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అన్ని రాజకీయ పార్టీలు నిబంధనల మేరకు నడుచుకోవాలని వారికి ..

# ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా నిర్వహించాలి

**(మొదటిపేజీ తరువాయి)**

అన్ని కులాల వారు ఎన్నికల్లో పోటీ చేయవచ్చు అన్నారు. ఎన్నికల్లో ధనబలం, అంగబలంతో ఇతరులను లోబర్చుకోవడానికి ప్రయత్నించడం ఎవరూ చేయరాదన్నారు. ఇతర పార్టీల అభ్యర్థులను నియంత్రించడం, దాడులు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. ర్యాలీ. సభలు, శాంతి యుతంగా నిర్వహించు కోవాలని అన్నారు. సమావేశాలలో మతపరమైన ప్రసంగాలతో ఇతరులను కించపరచడము లాంటివి చేయరాదన్నారు. అదేవిధంగా వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించరాదన్నారు. మంత్రులు ఇతర ప్రజాప్రతినిధులు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించడం శంకుస్థాపనలు చేయ రాదని అన్నారు. ప్రభుత్వ స్థలాలు అయిన మైదానాలు, పాఠశాలలు, కళాశాలల స్థలాలు మొదలగునవి అర్వోలు ప్రాధాన్యత క్రమంలో రాజకీయ పార్టీల సభలు, సమావేశాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఆయా నియోజకవర్గాలలో కేటాయించాలని ఆయన తెలిపారు. రాజ్యాంగాన్ని భంగపరిచే విధంగా మేనిఫెస్టోలు, హామీలు ఇవ్వరాదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి తేదీ:05-12-2023 వరకు అమలులో ఉంటుందన్నారు. నియమావళి పరిధిలోకి జిల్లాలోని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, మంత్రిత్వ శాఖలు, సంస్థలు, మొదలగునవి అన్ని ఎన్నికల కోడ్ పరిధిలోకి వస్తాయన్నారు. ఎన్నికల ప్రక్రియలో చట్టపరంగా చాలా అంశాలు క్రోడీకరించబడ్డాయి అన్నారు. అందులో భాగంగా మత ప్రాతిపదికన, భాషా ప్రాతిపదికన, కుల ప్రాతిపదికన ఏ విధమైన ప్రసంగాలు చేసినా ప్రలోభపెట్టిన వాటిపై ఫిర్యాదులు వస్తే అలాంటి విషయంలో విచారణ చేసి నిజమేనని నిర్ధారణ అయితే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రార్థన స్థలాలలో రాజకీయ పార్టీలకు సంబంధించిన సభలు, సమావేశాలు నిర్వహించరాదు అన్నారు. అదేవిధంగా ఎన్నికలలో ఓటర్ లను ప్రలోభ పరిచేలా, టీవీలు, ఇతర ఉచిత బహుమతులు పంపిణీ చేయడం ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకు వస్తాయన్నారు. పోలింగ్ బూత్లకు, కౌంటింగ్ సెంటర్లకు విధిగా ఎన్నికల గుర్తింపు కార్డు ఉన్నవారిని అనుమతించాలన్నారు. పోలింగ్ బూత్%శ్రీ% లకు 100 మీటర్ల దూరంలో ప్రచారం చేసుకోవాలన్నారు. ఎన్నికల నామినేషన్ కు పోటీ చేసే అభ్యర్థికి మూడు వాహనాలకు మాత్రమే వినియోగించాలన్నారు. ప్రచారానికి మాత్రం ఆర్వో అనుమతితో వాహనాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు, గుర్తింపు లేని పార్టీలకు ఎన్నికల నిబంధన మేరకు సభలు, సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆస్తులు, ఇండ్ల గోడలపై వాల్ రైటింగ్, జెండాల ఏర్పాటు కు విధిగా యజమానుల ద్వారా అనుమతి పొందిన పిదపనే ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. అనుమతి పత్రాలు అర్వోకు పంపాలన్నారు. పోటీ చేసే అభ్యర్థి తను ముందుగా ఒక బ్యాంక్ అకౌంట్ ప్రారంభించి ఆ ఖాతా నుండి అన్ని రకాల చెల్లింపులు చేసి దానికి సంబంధించిన వివరాలు ఆర్వోకు సమర్పించాలన్నారు. ఒకవేళ అభ్యర్థులు ఎలాంటి సమాచారం లేకుండానే డబ్బుల పంపిణీ, మద్యం పంపిణీ, బహుమతుల పంపిణీ, మొదలగున వాటిపై ఎన్నికల అధికారులు అప్రమత్తంగా ఉండి అన్నిటినీ లెక్క కట్టాలన్నారు. ఎన్నికల అధికారులు తనిఖీలలో భాగంగా నగదు పట్టుబడితే సీజ్ చేసి సంబంధిత ప్రొఫార్మాలు నమోదు చేసి ఉన్నతాధికారులకు తెలియపరచాలన్నారు. 10 వేల రూ.ల కు మించి ఎన్నికల సామగ్రి, 50వేల రూపాయల కంటే ఎక్కువ మొత్తం డబ్బులు రవాణా చేయరాదని అన్నారు.. ఎం సి ఎం సి టీం ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలలో వచ్చే అడ్వర్టైజ్మెంట్ ల వివరాలను సేకరించి అందులో అనుమతి పొందిన ప్రకటనలు, అనుమతి లేని ప్రకటనలు, పెయిడ్ ప్రకటనలుగా విభజించి ఆయా ప్రకటనలకు ఎంత వ్యయం అయిందో నిర్ధారించాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా పనిచేసే టీమ్లకు వెంటనే వాహనాలను ఏర్పాటు చేయాలని ఆర్ఓలను ఆదేశించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన ల పై సి.విజిల్ యాప్ ద్వారా వచ్చిన పిర్యధులను పర్యవేక్షణ బృందాలకు పంపడం జరుగుతుందని అన్నారు. పర్యవేక్షణ బృందాలు సి.విజిల్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని అన్నారు. సి.విజిల్ ఆప్ ద్వారా వచ్చిన పిర్యాదులు సంబంధిత బృందాలు వంద నిమిషాలలో చర్య తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులలో అధికారులకు కేటాయించిన బాధ్యతలను ఎలాంటి భయం లేకుండా, ప్రలోభాలకు లొంగకుండా నిబద్ధతతో పనిచేయాలన్నారు. గతంలో ఈ జిల్లాలో ఎన్నికల విధులలో అలసత్వం వహించినందుకు ఎన్నికల సంఘం నిబంధన మేరకు చర్యలు తీసుకున్నాయని విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆర్వోలు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, రవి, చెన్నయ్య, శ్రీరాములు, దామోదర్, భూసేకరణ స్పెషల్ కలెక్టర్ హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

**(మొదటిపేజీ తరువాయి)**

సబంధించిన ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలని బహిరంగ ప్రదేశాలలో అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు ఏర్పాటు చేయరాదన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2,42,711మంది ఓటర్లు ఉన్నారని వీరిలో 1,18,664 పురుషులు, 1,24,030 మహిళ ఓటర్లు, 17మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారన్నారు. వీరందరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 7మండలాలలో 308పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 2023 ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు 80సంవత్సరాలు దాటిన వృద్ధులకు, 40శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. ఒకవేళ పోస్టల్ బ్యాలెట్ ద్వారా కాకుండా పోలింగ్ కేంద్రాలకు వెళ్ళి ఓటు వేయాలనుకునే వృద్ధులకు, దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యూ లైన్ సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సీవిజిల్ యాప్ ద్వారా ప్రతి పౌరుడు ఎన్నికల నిర్వహణకు సబంధించి విఘాతం కలిగించే అంశాలు వీడియో తీసి పంపవచ్చు అన్నారు. నోడల్ అధికారి ఏఎస్పీ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.... ఎన్నికల నిర్వహణకు సంబందించి పోలీసు, రెవిన్యూ, ఎక్సైజ్ శాఖ సమన్వయంతో హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్-కోదాడ రోడ్డులో ఉన్న ఎన్ఎస్పీ కాల్వ వద్ద, దొండపాడు, బుగ్గమాదారం, పులిచింతల ప్రాజెక్ట్, చింత్రియాల, మఠంపల్లి వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్రమంగా మధ్యం, నగదు, లెక్కపత్రం లేని వస్తువులను రవాణ చేస్తే వాటిని సీజ్ చేస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్త్ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రామలింగారెడ్డి, తహశీల్దార్‌లు, మున్సిపల్ కమిషనర్‌లు, ఎంపీడీవోలు, ఎస్ఐలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే

**- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**హుజూర్‌నగర్, అక్టోబర్10, మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు చెన్నగా బాలకృష్ణ, సీపీఎం పార్టీకి చెందిన పార్తనబోయిన ఉపేందర్‌లు మంగళవారం వారి అనుచరులతో కలిసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువ కప్పిన అనంతరం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో వస్తుందని హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత కలిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి, యలక సైదులు, సులువ చంద్రశేఖర్, పోతనబోయిన రామూర్తి, ముస్తాఫా, సంపగి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# హోర్డింగ్‌లకు కోడ్ వర్తించదా..!

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 10, మనం న్యూస్** :ఈ నెల 9న ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న ఎన్నికలు జరగనున్నట్లు ఎన్నికల కమిషనర్ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 9 నుండి కోడ్ అమల్లోకి వస్తుందని ప్రకటన చేశారు. వెబ్ సైట్‌లో రాజకీయ నాయకుల పోటోలు, గోడల పైన రాతలు హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను కిందిస్థాయి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. రెండు రోజులు పూర్తి కావొస్తున్న మండల కేంద్రంలో కొన్ని ఫ్లెక్సీలు, గోడ రాతలు తీసివేసినప్పటికి అక్కడక్కడ గోడమిద రాతలు, పెద్ద హోడింగ్‌లు మాత్రం తొలగించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో ప్రజలు ఇదేంది ఎన్నికల కోడ్ వీళ్ళకు కోడ్ వర్తించదా?అని ఎవరికి వారే ప్రశ్నించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబందిత జిల్లా స్థాయి అధికారులు జోక్యం చేసుకోని పలు రాజకీయ నాయకుల హోడింగులను తొలగించాలని కోరుతున్నారు.




# బిఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 10, మనం న్యూస్ :** బిఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, మార్కెట్ కమిటి మెంబర్ ఇంద్రసేనారెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని జనగాం గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. మునుగోడు నియోజక వర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలిచిన సంవత్సర కాలంలోనే అనేక నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎన్నికల కోడ్ వచ్చినందున నిలిచిన పనులు పుర్తయై మరింత అభివృద్ధి జరగాలంటే మరోసారి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నే గెలిపించాలని అన్నారు. అందుకోసం బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోరకు విబేదాలు పక్కనబెట్టి కలసి కట్టుగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తిరుమలేష్, ఎంపిటీసి గడ్డం రాములమ్మ పెంటయ్య, గడ్డం ముత్యాలు, వార్డు మెంబర్లు ఉప్పునూతల రజిత, గడ్డం నరేష్, మంచాల యేసు, ప్రధాన కార్యదర్శి గడ్డం అంజయ్య, నాయకులు భాస్కర్‌రెడ్డి, తండా శ్రీను, బిఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుముల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నకిరేకంటి సైదులు మాదిగ

**– మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి**



**హాలియా:** సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి లిఅనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డిలి గారి ఆధ్వర్యంలో లిమాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డిలి గారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు,,,,,,,. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు జానారెడ్డి పిలుపుమేరకు క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలలో తనదైన పాత్ర నిర్వహించారు. ??నాగార్జునసాగర్ లియూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా 2015–నుండి 2021 వరకులి ఆరు సంవత్సరాలుగా నియోజకవర్గంలో క్రియాశీలకంగా పని చేశారు. ??హాలియా మున్సిపాలిటీలో లిమూడో వార్డులో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు బూత్ ఎనో రోలర్స్లి గా పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. ??రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో జానారెడ్డి,జై వీర్ రెడ్డి ఆదేశాల మేరకు పాల్గొని లి250 కి మీలి పాదయాత్ర చెపెట్టారు. ??సాగర్ నియోజకవర్గం పరిధిలో లిజై వీర్ రెడ్డి చేపట్టిన గిరిజన చైతన్య పాదయాత్రలి లో పాల్గొని ప్రచార కమిటీలో క్రియాశీలకంగా పనిచేశారు. పార్టీ కోసం నిరంతరం కట్టుబడి పనిచేస్తున్న లినకిరేకంటి సైదులు మాదిగలి ను గుర్తించి లిఅనుముల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగాలి నియమించినందుకు పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన సైదులు తనపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన కుందూరు జానారెడ్డి గారి కుటుంబానికి %ు% కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కాకునూరి నారాయణ గౌడ్, బ్లాక్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పగడాల నాగరాజ్ యాదవ్, మైనార్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు మజహార్ మోయినీద్దీన్, తక్కెళ్ళపల్లి సైదులు, గుర్రం అమరేందర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షుడు సాజిద్, గార్లపాటి గోవర్ధన్, అజ్జు, వినయ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# పైళ్ల ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ, అక్టోబర్ 10 (మనం న్యూస్):** మండలంలోని రెడ్ల రేపాక గ్రామంలో ఇటీవల మృతి చెందిన కందుల అంజయ్య, బందారపు రాములమ్మ, మాదా జగన్ గౌడ్ కుటుంబాలకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తన పైళ్ల ఫౌండేషన్ ద్వారా ఒక్కొక్కరికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ల రేపాక మాజీ సర్పంచ్ మాద శంకర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు సిరికొండ జహంగీర్, కందుల మహేష్, కందుల శంకరయ్య, బందారపు మల్లయ్య గౌడ్, నల్ల దుర్గయ్య, కుమ్మరి నరసింహ, జువ్వగాని నరసింహ, మార్కా సత్యనారాయణ గౌడ్, కందుల ప్రవీణ్, మాద జగన్ గౌడ్, మాద సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు

**– ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె శ్రీనివాస్**

**మనం నిడమనూరు:**
ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎన్నికల రిటర్నింగ్ అధికారిజే శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నిడమనూరు తాసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేటట్లు పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# భువనగిరి అభివృద్ధి ప్రధాతను సన్మానించిన గ్రామస్తులు

**భువనగిరి, అక్టోబర్ 10 (మనం న్యూస్):** నూతన మండల ఏర్పాటుకు కృషి చేసిన సందర్భంగా 10 గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే పై హర్షం వ్యక్తం చేశారు. భువనగిరి నియోజకవర్గం వలిగొండ మండలం నుండి వేములకొండ, అరూర్, గంగాపూర్, వెంకటాపూర్, ముద్దాపూర్, చిట్టాపూర్, గోపరాజు పల్లి, దుప్పల్లి, నర్సాపూర్ గ్రామాలను వేరు చేసి నూతన మండలంగా మత్స్యాద్రి వేములకొండ అరూర్ మండలంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కృషితో సీఎం కేసీఆర్ ప్రకటించినందుకు భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డిని ఆగ్రామ సర్పంచులు, నాయకులు మరియు గ్రామాల ప్రజలు కలిసి ఘనంగా సన్మానించి హర్షం వ్యక్తం చేశారు.

**సభా మైదానాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే...**

ఈనెల 16 తేదీన అసెంబ్లీ సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోసం నిర్వహిస్తున్న బహిరంగ సభకు సీఎం కేసీఆర్ వస్తున్న సందర్భంగా సభా మైదానాన్ని మంగళవారం భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పరిశీలించారు.



# మానసిక సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**– ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు**



**నల్గొండ, అక్టోబర్ 10 (మనం న్యూస్ ) :**

మానసిక సమస్యల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఐ యం ఏ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు అన్నారు.ప్రపంచ మానసిక దినోత్సవం సందర్భంగా ఐ యం ఏ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని రామగిరి లో ఉన్న హెరిడే భవన్ లు మానసిక రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం సార్వత్రిక మానవ హక్కుఅనే నేపథ్యంతో ప్రజలు మానసిక ఆరోగ్యం మెరుగుపరచడానికి ప్రతి ఒక్కరు అవగాహన కల్పించాలన్నారు. మానసిక ఆరోగ్యాన్ని సార్వత్రిక మానవ హక్కుగా ప్రోత్సహించి రక్షించే చర్యలను నడపడానికి ఒక మంచి అవకాశం అన్నారు.మానవ సంపూర్ణ ఆరోగ్యంలో మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమైనదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా %ణతీ% అనితా రాణి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఎనిమిది మందిలో ఒకరు మానసిక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. వారి శారీరక ఆరోగ్యం వారి శ్రేయస్సు ఇతరులతో కలిసిపోయే విధానంపై వారి జీవనోపాధిపై కూడా ప్రభావం చూపుతుందన్నారు.మానసిక సమస్యలకి పరిష్కార మార్గములు తెలియక అధికశాతం మంది అశాంతి, అసంతృప్తి, నిరాశతో జీవిస్తున్నారని ఈ సమస్యలతో సతమతమయ్యేవారిని మానసిక వైద్యున్ని సంప్రదించవలసిన అవసరం ఉందన్నారు. మానసిక రోగులు వారి స్థితిగతులపై అవగాహన కల్పించి మానసిక వైద్యులను సాంప్రదించే విధంగాసహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి, డాక్టర్ విశ్వ జ్యోతి,డాక్టర్ అనూష,డాక్టర్ విశ్వాంక్ రెడ్డి,డాక్టర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హాలియా పట్టణంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ గారి పుట్టినరోజు వేడుకలు



**హాలియా:** మొదటగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టినరోజు సందర్భంగా మొక్కను నాటారు, అనంతరం రామాలయం, ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు ఎమ్మెల్యే భగత్ గారు. రామాలయం నుంచి బయలుదేరిన ఎమ్మెల్యే నోముల భగత్ గారికి భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు అభిమానులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలతో కలిసి ప్రధాన రహదారి పై ర్యాలీగా బయలుదేరి లక్ష్మీ నరసింహ స్వామి గార్డెన్ కు చేరుకొని కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెప్పడానికి పెద్ద ఎత్తున నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే భగత్. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజయేందర్ రెడ్డి,జడ్పీటీసీ అబ్బిడి కృష్ణా రెడ్డి,రాష్ట్ర నాయకులు సాధ%శీ% సంపత్ కుమార్. ఎంపీపీలు మంచికంటి వెంకటేశ్వర్లు, బొల్లం జయమ్మ, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్స్, కౌన్సిలర్లు,పట్టణ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా మణులు, నోముల అభిమానులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులను ఆదరించాలి

**– జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి దీప్తి**

**నల్గొండు అక్టోబర్ 10 (మనం న్యూస్ ) :** మానసిక వికలాంగులను ప్రతి ఒక్కరు ఆదరించాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి దీప్తి అన్నారు. మంగళవార%శీ% ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నల్గొండలోని నిర్మల హృదయ్ మానసిక కోల్పోయిన అశ్రమం లో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి దీప్తి ఆశ్రమానికి విచ్చేసి మానసిక ఆరోగ్యం సార్వత్రిక మానవ హక్కు అని అందుకే మెంటల్ హెల్త్ మరియు మానసిక ఆరోగ్యంలోని అసమానతలను పరిష్కరించడానికి మరియు కొందరికి మాత్రమే కాకుండా అందరికీ మంచి మానసిక ఆరోగ్యానికి కృషి చేయడానికి అందరము అంకితభావంతో పనిచేయాలని అన్నారు. అదేవిధంగా ఆశ్రమంలోని వారందరికీ పండ్లు పంపిణీ చేసి భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోవృద్ధుల శాఖ అధికారి శ్రీ నాగిరెడ్డి, పారా లీగల్ వాలంటరీ భీమనపల్లి శ్రీకాంత్, ఆశ్రమం నిర్వాహకులు సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఋ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క పరీక్షను సరిగా నిర్వహించలేదు

**- ప్రభుత్వానికి ఓటు హక్కు ద్వారా సమాధానం చెప్పాలి**

**- టివియువి రాష్ట్ర కార్యదర్శి చుక్క సైదులు, జిల్లా అధ్యక్షులు కిన్నెర శ్రీనివాస్**



**నల్గొండు అక్టోబర్ 10 (మనం న్యూస్ )** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క పరీక్షను కూడా సరిగా నిర్వహించకుండా విద్యార్థులను నిరుద్యోగులను పేదలను అందర్నీ అయోమయానికి గురి చేస్తూ పరీక్షలను సరిగా నిర్వహించినటువంటి యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి ఓటు ద్వారా సమాధానం చెప్పాలని టీవీ యు వి రాష్ట్ర కార్యదర్శి చుక్క సైదులు మరియు జిల్లా అధ్యక్షులు కిన్నెర శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రం వచ్చిన 9:30 ఏళ్ల పాలనలో నిరుద్యోగులు పూర్తిగా వాళ్ళ యొక్క జీవితాలను ఫణంగా పెట్టి ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్నటువంటి తరుణంలో ఈ పేపర్ లీకేజీలు ఈ కానిస్టేబుల్ ఎగ్జామ్ లో మళ్లీ కోర్టుకు ఎక్కడ ఇవన్నీ చూసిన తర్వాత చదువుకుందాం అనుకున్న నిరుద్యోగి ఎవరు కూడా ఈ రాష్ట్రంలో ఉద్యోగం పొందుదామనే ఆశలు లేకుండా పోయాయి డీఎస్సీ అనేది అసలు ఊసే లేకుండా పోయింది అంతేకాకుండా టీచర్ పోస్టులు నింపకుండా ప్రభుత్వ బడులలో అల్పాహారం అని పెట్టి లాస్ట్ మూమెంట్లో ఇటువంటి కార్యక్రమాలు చేయడం సిగ్గుచేటు అని మాట్లాడడం జరిగింది మరి ఇంత ఇసికించిన బాధపెట్టిన ఈ తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్నటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పీడ వదిలించుకునేందుకు నిరుద్యోగులు అందరు కూడా వచ్చే ఎలక్షన్లో గట్టి సమాధానం చెప్పాలని కోరారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో సైదులు రాము సంతోష్ దిలీప్ లింగయ్య సంధ్య ప్రసాద్ నరేష్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ గ్యారంటీ స్కీమ్స్ కేసీఆర్ కు భయం..!

**- బీఆర్ఎస్ స్కీం లను ప్రజలు నమ్మట్లేదు..! - సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీరభద్రం**




**మిర్యాలగూడ :** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములతో కేసిఆర్ లో భయం మొదలైందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం స్థానిక ఎన్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో మిర్యాలగూడ నియోజవర్గ స్థాయి ముఖ్య నేతల మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ ఎస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ స్కీములను ప్రజలు నమ్మడం లేదన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఏర్పడిన ఇండియా కూటమిలో 28 పార్టీలు ఉన్నాయన్నారు. ఈ కూటమి మోదీని గద్దె దించే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడారు. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎన్నికల అనంతరం బందవుతాయని ఆరోపించారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎర్రజెండా నిరంతరం పోరాడుతుందన్నారు. శాశ్వతంగా ప్రజలకు లబ్ది చేకూర్చే విధంగా పథకాలు అందేలా చూస్తున్నట్లు చెప్పారు. తాత్కాలిక ప్రయోజనాలకు ఆశపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి మిర్యాలగూడలో ఎర్రజెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం నల్గొండ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వర్ రావు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రైతు సంఘ%శీ% జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి. వరలక్ష్మి, సీనియర్ నాయకురాలు గాదే పద్మ తదితరులున్నారు.

# రైతులకు రూ.199 కే ప్రమాద భీమా

**ఆత్మకూర్(ఎం),**

**అక్టోబర్ 10 (మనం న్యూస్):**

రైతులకు ఏడాదికి రూ.199 తో మూడు లక్షల ప్రమాద భీమా కల్పిస్తున్నట్లు మన గ్రోమోర్ కంపనీ మేనేజర్ జోగు నరేష్ తెలిపారు. మంగళవారం ఎంపీడీవో ఆఫీస్ పక్కన ఉన్న మన గ్రోమోర్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 18 నుండి 65 సంవత్సరములు కలిగినవారు ఈ భీమాకు అర్హులని, కేవలం రూ.199 రూపాయలు మాత్రమే చెల్లించి ఈ బీమా పొందవచ్చని తెలిపారు. ఈ బీమా పాము కాటు, పిడుగుపాటు, విద్యుత్ ఘాతం, రోడ్డు ప్రమాదాలకు వర్తిస్తుంది అని అన్నారు. వివరాలకోసం మన గ్రోమోర్ సెంటర్ ఆత్మకూరు 8978781313, 9177351613 కి సంప్రదించాలి అని పేర్కొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు క్షేత్రస్థాయిలో చర్యలు



**భువనగిరి, అక్టోబర్ 10 (మనం న్యూస్):** ఎన్నికల షెడ్యూలు ప్రకటన అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు క్షేత్రస్థాయిలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టరు టి.వినయ కృష్ణారెడ్డి నేడొక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన 24 గంటలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ననుసరించి జిల్లాలో 3194 వాల్ పెయింటింగ్స్, 5435 పోస్టర్స్, 5280 బ్యానర్స్, ఇతర చోట్ల 370, అలాగే ప్రయివేటు స్థలాలలో సంబంధించి 1062 వాల్ పెయింటింగ్స్, 341 పోస్టర్స్, 150 బ్యానర్స్ , ఇతర చోట్ల 5 తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే గత మూడు రోజుల నుండి ఇప్పటివరకు 3 లక్షల 47 వేల 312 రూపాయల విలువ గల మద్యం పట్టివేత జరిగిందని, 77 మందిని బైండోవర్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ననుసరించి ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీ ఆదివరాహా లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**హుజూర్‌నగర్,అక్టోబర్10,మనంన్యూస్:**

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆది వరాహా లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో మంగళవారం బహుళ ఏకాదశి నక్షత్రం మాఘ సందర్భంగా సహస్రనామ ఫల పుష్పార్చన పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉత్సవమూర్తులను పంచామృతాలతో అభిషేకించి ప్రత్యేక పూజలు, 12 సహస్ర నామ ఫల పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ. లక్ష్మణ్‌రావు, ఆలయ చైర్మన్ గండు సైదులు మామిడి లక్ష్మి, దేశగాని సాంబశివ-సుధకవిత దంపతులు, దర్మకర్తలు సురభికుషేల్, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారచార్యులు, ముడుంబై మనోహర చార్యులు, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్, రమేష్, ఉపేందర్, గోపికృష్ణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.